VICTORY

విక్టరీ

# జంతు శాస్త్ర నిఘంటువు

(ఇంగ్లీషు - తెలుగు)





# Zoology Dictionary

# జంతుశాస్త్ర నిఘంటువు

## (ఇంగ్లీషు - తెలుగు)

✍
T. Prasad, M.Sc.

విక్టరీ పబ్లిషర్స్
# 30-17-18, వారణాశివారి వీధి, సీతారాంపురం,
విజయవాడ- 2. ఫోన్ : 0866 - 2444156.

VICTORY

# జంతు శాస్త్ర నిఘంటువు

**(ఇంగ్లీషు - తెలుగు)**

© Ln. **I. Ramakumar,** PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

1st Edition : 2013

**Price : Rs. 80-00**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ - 2.
**ఫోన్ : 0866 - 2444156**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ - 520 003.
**ఫోన్ : (0866) 2570192, 2570309**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు - 500027.
**ఫోన్ : (040) 65528228, 24653879**
**(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314**

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపు లలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచి లలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరిముద్రణలో సరిచేయగలం. ఏవిషయమైన **ramakumarimmadisetty@yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 31712393082 సాయి వెంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :*** **విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**

**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

## A

**A-Band (నిష్కాంతి పట్టి) :** చారల కండరముపై ఉన్న నలుపు గీత, దాని మధ్య ఉన్న తక్కువ నల్లని ప్రాంతాన్ని 'H- మండలము లేక హెన్సన్స్ చక్రిక అంటారు. H - మండలము మధ్య ఉన్న నల్లని గీతను M- గీత లేక M పట్టి అంటాము.

**Abducens (అబ్డుసెన్స్) :** 6వ కపాలనాడి, మజ్జాముఖ, పార్శ్వ భాగము నుండి ఏర్పడి, 6వ కంటి కండరానికి (బాహ్యాభుజ), కంటి రిట్రాక్టర్ బల్బయికు పోతుంది.

**Abdomen (ఉదరము) :** ఉరము తరువాత ఉన్న ప్రాంచర్స్అంతరంగాలన్నీ ఇందులోనే ఇమిడి ఉంటాయి.

**Abiogenesis (నిర్జీవ సృష్టివాదము) :** నిర్జీవ పదార్థము నుండి అన్ని జీవ జాతులు యాదృచ్ఛికంగా ఏర్పడినాయని ఈ సిద్ధాంతము చెపుతుంది. ఉదా: కుళ్ళిన మాంసము నుండి మీగట్లు, తేమనేలల నుండి చేపలు, కప్పలు, శిధిలమైన ఎరువు నుండి పురుగులు, కీటకాలు ఏర్పడుట, ప్రస్తుతము దీనికి అంత ప్రాధాన్యత లేదు.

**Aboral (ప్రతిముఖ) :** నోటికి వ్యతిరేక దిశలో ఉన్న తలాన్ని ప్రతిముఖ తలము అంటారు. జెల్లీ చేపలు, సముద్ర నక్షత్రాల అగ్రభాగాన్ని ప్రతిముఖ తలము అంటాము.

**Abomasum (అబోమాసమ్) :** నెమరవేయు జీవుల (ఉదా: ఆవు, మేక) జీర్ణాశయములోని ప్రధానభాగము.

**Absorption (శోషణము) :** జీర్ణమైన ఆహార పదార్థాలు, చిన్నపేగు గోడలలోకి ఆంత్ర చూషకాల ద్వారా పీల్చుకొనబడుట.

**Abyssal (అతి లోతు సముద్ర ప్రాంతము) :** 2000 మీటర్ల కంటే ఎక్కువ లోతు ప్రాంతము. కారు చీకటిగా ఉండి మిక్కిలి నిశ్శబ్దంగా ఉంటుంది.

**Accomodation (అకామడేషన్) :** చూపుకు తగినట్లు కంటిలో జరిగే మార్పులు.

**Acellular (అకణ లేక వికణ లేక కణ రహితమైన) :** అకణ జీవులైన ప్రోటోజోవా వర్గ జీవులు.

**Acetabulum (ఉదూఖలము) :** శ్రోణీ మేఖల (కప్ప)లోని గిన్నెవంటి కుహరము. తొడ ఎముక తల దీనిలో ఇమిడి ఉండి బంతి గిన్నె కీలును ఏర్పరుస్తుంది.

**Acetylcholine (ఎసిటైల్‌కొలైన్) :** నాడీ అంత్యాలలో స్రవించబడి, నాడీ ప్రచోదనాల ప్రసరణలో తోడ్పడే ఎంజైము.

**Acid(ద్రావణము):**ఆమ్లాము,వేడి ద్రావకము

**Acinus (లఘులంబిక) :** గ్రంధుల అతిచిన్న లంబిక.

**Acoelous (గర్తరహిత) :** గర్తాలు లేక పుటాలు లోపించిన కప్ప 9వ కశేరుకము ఈ కోవకు చెందుతుంది.

**Acorn-worm (బలనోగ్లాసస్) :** హెమీ కార్డేటా జీవి

**Acquired Characters (ఆర్జిత గుణాలు) :** ఇవి వాడుక వలన ప్రాముఖ్యము పొందిన అవయవాలు లేక ప్రాముఖ్యత కోల్పోవుట వలన అదృశ్యమైన అవయవాలు.

**Acrodont dentition :** దవడ పూర్వ భాగానికి అంటుకొని ఉన్న దంతాలు. ఉదా: కొన్ని అస్థిచేపలు, యూరోమాస్టిక్స్.

**Acromegaly (ఎక్రోమెగాలి) :** ఎముకల పెరుగుదల పూర్తయిన తర్వాత పెరుగుదల హార్మోను (Growth Hormone) పిట్యూటరి గ్రంధి నుండి అధికముగా స్రవింపబడుట వలన కలుగు ఒక రోగము.

**Acrosomal Cap (ఏక్రోసోమల్ టోపి) :** శుక్రకణము తలపై ఉన్న టోపి వంటి నిర్మాణము గాల్జీ నిర్మాణాలతో ఏర్పడి ఉండి, శుక్రకణము అండత్వచాన్ని ఛేదించు కొని పోవుటలో తోడ్పడుతుంది.

**ACTH (Adrino Cortico Trophic Hormone) (అడ్రినో కార్టికో ట్రోఫిక్ హార్మోను) :** పిట్యూటరీ గ్రంధి పూర్వ లంబికలో స్రవింపబడు ఒక హార్మోను, అడ్రినల్ గ్రంధి (అధివృక్క గ్రంధి) వల్కలాన్ని ఉత్తేజపరచి, గ్లూకో, మినిరాలో కార్టికాయిడ్ హార్మోన్లు ఉత్పత్తిలో తోడ్పడుతుంది.

**Actin (ఏక్టిన్) :** చారల కండరములోని లేత రంగు పట్టీలో ఉండే ప్రోటీన్. దీని అణు బరువు 70,000 మాత్రమే ఉంటాయి.

**Actinal (ముఖతలము) :**

**Activator (యాక్టివేటర్) :** చైతన్యవంతము పదార్థము. ఉదా : జీర్ణాశయములో స్రవింప బడు చైతన్య రహితమైన పెప్సినోజన్, HCl చర్య వలన, చైతన్యవంతమైన పెప్సిన్‌గా మారుతుంది.

**Active transport (సక్రియ రవాణా) :** కణత్వచము ద్వారా కొన్ని పదార్థాలు ఈ పద్ధతి ద్వారా లోపలకు, లేక బయటకు ప్రయాణిస్తు ఉంటాయి.

**Actomyosin (ఏక్టోమయోసిన్) :** కండర సంకోచ సమయంలో ఏక్టిన్, మయోసిన్ ప్రోటీన్ల కలయిక వల్ల ఏర్పడే సంక్లిష్ట పదార్థము.

**Acupuncture (ఎకూపంక్చర్) :** పొడవైన సూదులను గుచ్చి, వ్యాధులను నయము చేసే పురాతనమైన వైద్య విధానము.

**Adaptation :** అనుకూలనము అవస రానుగుణంగా జీవుల మార్పు చెంది పరిస్థితులకు అనుకూలంగా మారుట, పక్షులు రెక్కలు ఏర్పరచుకొనుట, పాములు చలనాంగాలను కోల్పోయి, పొడవుగా సాగుట.

**Adaptive Convergence (అభిసారి పరిణామము) :** భిన్న నిర్మాణము, భిన్న పుట్టు పూర్వోత్తరాలు కలిగి వేరు వేరు పరిసరాలలో జీవించే జీవులు, అవసరానుగుణంగా ఒకే విధమైన పరిసరాలలో జీవించ వలసి వచ్చి నపుడు వాటి నిర్మాణంలో మార్పులు జరిగి, అవి ఒకదానినొకటి పోలి ఉంటాయి. ఉదా : పక్షిరెక్క, కీటకము రెక్క గబ్బిలము రెక్క.

**Adaptive radiation (ఉపయుక్త వికిరణము) :** ఒకే నిర్మాణము కలిగి, ఒకే పరిసరంలో జీవించే జీవులు కొన్ని కాల క్రమేణా నూతన పరిసరాలకు వలస పోయినపుడు అవి కొన్ని మార్పులు చెంది నూతన పరిసరాలకు అనుగుణంగా మారుతాయి. అప్పుడు అవి విడివిడిగా ఉంటాయి.

**Addision's disease (ఎడిసన్స్ వ్యాధి) :** అధివృక్క గ్రంధులు క్షీణించినపుడు కలుగు వ్యాధి.

**Adductor muscle (అపవర్తనీ కండరము) :** పెలిసిపోడా (బైవాల్వియా) మలస్క జీవులలో ఉండి, రెండు చిప్పలను (కర్పర అర్ధ భాగాలను) దగ్గరకు లాగుటలో తోడ్పడు తుంది.

**Adenine (ఎడినైన్) :** DNA లోని ఒక ప్యూరైన్, థైమైన్ అనే పిరిమిడైన్‌తో కలు స్తుంది.

**Adenohypophysis (పిట్యూటరీ గ్రంధి (పీయూష) పూర్వలంబిక) :** 6 ప్రధానమైన హార్మోనులను స్రవిస్తుంది. (TSH, ACTH, GH, STH, FSH, LH, LTH).

**ATP (Adenosine Triphosphate) (ఎడినోసైన్ ట్రై ఫాస్పేట్) :** శక్తిని నిల్వ చేసే న్యూక్లియోటైడ్, ADP, AMP లుగా మారి జీవక్రియలకు అవసరమైన శక్తిని అంద చేస్తుంది.

**ADH (Antidiuretic Hormone) (ఏంటి డై యురేటిక్ హార్మోన్) :** దీనిని వాసోప్రెస్సిన్ అని కూడా అందురు. పిట్యూటరీ గ్రంధి పరాంత లంబికలలో నిల్వ ఉండి, అవసరానుగుణంగా విడుదలవు తాయి. మూత్ర స్రావనాళికలలో ప్రాథమిక మూత్రములోని నీటిని తిరిగి పీల్చుకొన బడుటలో ప్రధాన పాత్ర వహిస్తుంది. లోపించిన కలుగువ్యాధి డయాబెటిక్ ఇన్‌సి పిడస్.

**Adipose (క్రొవ్వు లేక వసాదేహము) :** జంతువులలో ఈ రూపములోనే ఆహార పదార్థాలు నిల్వ చేయబడతాయి.

**ADP (Adinosine Diphosphate (ఎడినోసైన్ డై ఫాస్పేట్) :** ATP విచ్ఛిన్నమై నపుడు శక్తితోపాటు ఏర్పడిన పదార్థము.

**Adrenal Cortex (అధివృక్క గ్రంధి వల్కలము) :** గ్లూకో, మినిరాల్ కార్టికాయిడ్స్ అనే స్టీరాయిడ్ హార్మోనులను ఉత్పత్తి చేస్తుంది.

**Adrinaline (ఎడ్రినాలిన్) :** ఎపినెఫ్రిన్ అని కూడా అందురు. పోరాట లేక పలాయన అధివృక్క గ్రంధి దవ్వలో ఏర్పడే హార్మోను అత్యవసర పరిస్థితులలో స్రవింపబడుతుంది.

**Adrenal Gland (అధివృక్క గ్రంధి) :** అంతఃస్రావక గ్రంధి మూత్రపిండాల ఉదర భాగాన (కప్ప) లేక పూర్వభాగాన (ఎలుక) ఉంటుంది. వల్కలము మరియు దవ్వగా ఏర్పడి ఉంటుంది. వల్కలము నార్ ఎపి నెఫ్రిన్, కార్టికాయిడ్ హార్మోనులను, దవ్వ ఎపినెఫ్రిన్‌అనేహార్మోనులనుఉత్పత్తి చేస్తాయి.

**Adrenal medulla (అధివృక్క గ్రంధి) దవ్వ :** ం

**Adsorption (సంసజనము) :**

**Aerial (వాయుగత) :** గాలి సంబంధమైన

**Afferent (అభివాహి) :** ఒక అవయవము వైపు వచ్చునది. ఉదా : అభివాహి ధమని భౌమన్స్ గుళికలోకి రక్తాన్ని చేరవేస్తుంది.

**Affinity (సంబంధ బాంధవ్యాలు) :** అనుగుణము ప్రీతి

**Agglutinisation (అవక్షేప మేర్పడుట) :** రక్త గ్రూపులను తెలుసుకొనుటకు అవక్షేప పరీక్షలను ఉపయోగిస్తారు.

**Agnathostomata (అహను సకశేరుకాలు) :** సకశేరుకాల ఒక అధి విభాగము. దవడలు లోపించిన సకశేరుకాలు దీనిలో చేర్చబడి నాయి. ఉదా : హాగ్‌ఫిష్, పెట్రోమైజాన్.

**Agranulocytes (రేణుకా రహిత కణాలు) :** రేణుకలు లోపించిన తెల్ల రక్త కణాలు పెద్ద, అవిచ్ఛిన్న కేంద్రకాన్ని కలిగి ఉంటాయి. శోష కణాలు, మోనోసైట్లు ఈ తరగతికి చెందు తాయి.

**Albinos :** వర్ణత్వాన్ని కోల్పోయిన జీవులు ఉదా : తెల్లఎలుక, తెల్ల పెద్దపులి.

**Albinism (ఆల్బినిజమ్) :** జన్యువుల ఉత్పరి వర్తన వలన కలుగు అవలక్షణము కళ్ళు, చర్మము, రోమాలు వర్ణకణాలను కోల్పోవుట వలన తెల్లబడతాయి.

**Albumen (శ్వేతకము) :** స్త్రీ బీజవాహిక స్రవించు ఒక ప్రోటీన్ పదార్ధము సాధా రణంగా అండాలలో నిల్వ చేయబడి, ఎదిగే పిండానికి ఆహారంగా ఉపయోగపడుతుంది. ఉదా : కోడిగుడ్డు.

**Alimentary Canal :** ఆహారనాళము.

**Allantois (అళిందము) :** ఉల్బధారులలో (పక్షులు, సరీసృపాలు,) ఏర్పడే ఒక పిండత్వచము.

**Allantochorion (అల్లంటోకోరియాన్) :** పక్షుల, క్షీరదాల గుడ్లలో ఏర్పడి (అల్లం టాయిస్, కోరియాన్‌ల కలయిక వలన) శ్వాస విసర్జన క్రియలలో తోడ్పడుతుంది.

**Allete (యుగవికల్పకము) :** ఒక జత ప్రత్యామ్నాయ లక్షణాలను నిర్ణయించే కారకాలు.

**Alpha Cells (α-Cells (ఆల్ఫా కణాలు) :** లాంగర్ హన్స్ పుటికలలో ఉండి గ్లూకగాన్, హార్మోనును స్రవిస్తాయి. ఇది గ్లైకోజెన్‌ను గ్లూకోజ్‌గా మార్చే గ్లైకోజెన్ లైటిక్ హార్మోను.

**Alternation of generations (ఏకాం తర జీవిత చరిత్రలు) :** దీనిని మెటాజెనిసిస్ అని కూడా అంటారు. ఈ విధానములో లైంగిక, అలైంగిక పద్ధతుల ద్వారా ప్రత్యుత్పత్తి జరిపే దశలు ఒకదాని తరువాత ఒకటి ఏర్పడతాయి.

**Alveoli (వాయుకోశాలు లేక గోణులు) :** ఊపిరితిత్తిలోని అతి చిన్న కుహరాలు రక్తకేశ నాళికల వలతో కప్పబడి ఉంటాయి. శ్వాస వాయువుల మార్పిడి వాటిలోనే జరుగు తుంది.

**Alveolar glands (ఆల్వియోలార్ గ్రంధులు) :** ఫ్లాస్క్ ఆకారపు గ్రంధులు గోదురు కప్ప విషగ్రంధులు, కప్ప శ్లేష్మ గ్రంధులు.

**Amennorrhea (ఎమెనోరియా) :** స్త్రీలలో మెనుస్ట్రువల్ సైకిల్ లేకపోవుట.

**Amenocentosis (అమినోసెంటాసెస్) :** పిండము చుట్టూ ఉన్న ఉల్బ ద్రవాన్ని (ammiotic fluid) పరీక్షల కొరకు సేకరించే పద్ధతి.

**Aminoaciduria (అమినోయాసిడూరియ) :** మూత్రపిండాలకు సంబంధించిన ఒక వ్యాధి. బౌమన్స్ గుళికలో రక్త సూక్ష్మ నాళనము ద్వారా ఏర్పడిన ప్రాథమిక మూత్రములోని ఉపయోగపడే అమినో ఆమ్లాలు తిరిగి రక్తములోకి పీల్చుకొనబడక, బయటకు విసర్జింపబడుట.

**Aminoacid (అమినో ఆమ్లము) :** ఒక అమైన్ ($NH_3$), ఒకటి లేక అంతకంటే ఎక్కువ కార్బాక్సిలిక్ (COOH) గ్రూపులను కలిగి ఉన్న కర్బన పదార్థము. ప్రోటీన్‌లు

వీటి కలయిక వలననే ఏర్పడతాయి. ఇంతవరకు ఇరవై కంటే ఎక్కువ అమినో ఆమ్లాలను గుర్తించారు. అమినో ఆమ్లాలను కలిపే బంధాలను, పెప్టైయిడ్ బంధాలు (CO; NH) అందురు.

**Amitosis (ఎమైటాసిస్) :** ప్రత్యక్ష కేంద్రక విభజన, ఈ విభజనలో క్రోమోజోములు ఏర్పడవు. కేంద్రకము సాగి, మధ్యకు విభజన చెందుతుంది.

**Ammonia (అమ్మోనియా) ($NH_3$) :** అమైనో ఆమ్లాలక్రమపతనమువలన ఏర్పడే ప్రధాన నత్రజని సంబంధమైన విసర్జన పదార్ధము.

**Ammocoete larva (ఎవెమ్మోసీట్ డింభకము) :** పెట్రోమైజాన్ డింభకము (క్రేని యేటా ఉపవర్గము, ఎనేతా అధి విభాగము)

**Ammonotelic (అమ్మోనోటెలిక్) :** అమ్మోనియాను నేరుగా విసర్జించే జీవులను అమ్మోనో టెలిక్ జీవులు అంటారు. ఉదా : పొరిఫెరా, చేపలు, నిడేరియా జీవులు.

**Amnion (ఉల్బము):** పక్షులు, సరీసృపాలు, క్షీరదాల పిండాభివృద్ధి సమయంలో, పిండంచుట్టూఏర్పడే ప్రధాన పిండత్వచము. అందు వలననే వాటిని ఉల్బదారులు అంటారు. ఉల్బద్రవముతోనిండి ఉంటుంది.

**Amniota (ఆమ్నియోటా) :** ఆమ్నియోటా అంటే పక్షులు, సరీసృపాలు, క్షీరదాలను కలిపి అంటారు. వీటి పిండాభివృద్ధి సమయంలో పిండత్వచాలైన ఉల్బము, వరాయువు(Chorion),అళిందము(Allantois) సొనకోశము (Yolk Sac)ఏర్పడతాయి.

**Amoeba (అమీబా) :** ప్రోటోజోవా వర్గానికి, రైజోపోడా విభాగానికి చెందిన అతి సూక్ష్మ జీవి.

**Amoebic dysentery (అమీబిక్ విరోచనాలు) :** ఎంటమీబా హిస్టోలైటికా అనే ప్రోటోజోవా జీవి మానవుని పెద్ద ప్రేగులో అంతర పరాన్నజీవిగా ఉండి ఈ వ్యాధిని కలగచేస్తుంది. వ్యాధి బాగా ముదిరినపుడు మలంతో పాటు రక్తము, అమీబాలతో కూడి ఉన్న శ్లేష్మ పదార్ధము విసర్జింపబడతాయి.

**Amoebid movement (అమీబాయిడ్ చలనము) :** మిధ్యాపాదాల ద్వారా జరిగే చలనము.

**Amoebocytes (అమీబాసైట్లు) :** పొరిఫెరా జీవుల దేహములో ఉండే అమీబా వంటి కణము.

**Amphibious (ఉభయ జీవత్వము) :** భూమి మీద, నీటిలోను ఉభయ జీవనాన్ని గడుపుట. ఉదా: మొసలి, కప్ప.

**Amphibia (ఉభయ జీవులు) :** కార్డేటా వర్గపు ఒక విభాగము. మొట్టమొదట భూచరాలు భూమిమీద, నీటిలోను జీవనాన్ని గడుపుతాయి. కాబట్టి వీటికి ఉభయ చరాలు అనే పేరు వచ్చింది. సాధారణంగా లార్వా దశలు మొప్పలను, ప్రౌఢ జీవులు ఊపిరి తిత్తులను కలిగి ఉంటాయి. అస్థిరోష్ణ జీవులు, సంతానోత్పత్తి సమయంలో నీటివైపు ఆకర్షింపబడతాయి.

**Amphiblastula (ఆంఫిబ్లాస్టులా) :** స్పంజికల లార్వా.

**Amphimixis (ఆంఫిమిక్సస్) :** శుక్ర కణము, అండముల కేంద్ర కలయిక.

**Amphicoelous (ఉభయగర్త) :** కశేరు మధ్యము, రెండు చివరలా పుటాకార తలాలను కలిగి ఉండుట. కప్ప 8వ కశేరుకము ఈ కోవకు చెందుతుంది.

**Amphyplaty (ఆంఫిప్లాటి) :** (కశేరు మధ్యము, రెండు చివరలా చదునుగా ఉండుట, క్షీరదాల కశేరుకాలు ఈ తరగతికి చెందుతాయి.

**Amplexary pads (సంపర్క మెత్తలు) :** సంపర్క సమయంలో మగకప్ప పూర్వాంగపు మొదటి వేలువద్ద ఏర్పడే మెత్తల వంటి నిర్మాణాలు.ఇవి ఏర్పడుట మగకప్పల ద్వితీయ లైంగిక లక్షణము. ఆడ కప్పలను పట్టుకొనుటలో తోడ్పతాయి.

**Ampulla (కలశిక) :** బెలూనువలె ఉబ్బిన ప్రాంతము. ఎకైనోడెర్మేటా జీవుల నాశికా పాదాలు. లోపలి చెవి అర్ధచంద్రాకారపు నాళాలు వీటిని కలిగి ఉంటాయి.

**Ampulla of Lorenzeni(ఆంపుల్లా ఆఫ్ లొరంజని) :** మృదులాస్థి చేపల (కాండ్రిక్ థిస్)లో ఉండేఉష్ణగ్రాహక జ్ఞానేంద్రియాలు.

**Amylase (ఆమిలేజ్) :** ఈ ఎంజైము పిండి పదార్థాన్ని చక్కెరగా మారుస్తుంది. ఇది క్లోమ రసములో ఉంటుంది.

**Amylopsin (అమిలాప్సిన్) :** కప్ప క్లోమ రసములో ఉండే పిండి పదార్థాన్ని మాల్టేజ్ చక్కెరగా మారుస్తుంది.

**Anabolism (నిర్మాణక్రియ) :** జీవక్రియలోని నిర్మాణదశ. ఈ దశలో వినియోగ పదార్థాల ఉత్పత్తి జరుగుతుంది.

**Anadromous (ఎనడ్రోమస్) :** సంతానోత్పత్తి సమయంలో, సముద్ర చేపలు మంచి నీటి నదులలోకి వలసపోవడాన్ని ఎనడ్రో మస్ వలస విధానము అంటారు.

**Anaemia (రక్తహీనత):** రక్తములోని హిమోగ్లోబిన్ శాతము తగ్గినప్పుడు లేక ఎర్ర రక్త కణాల శాతము తగ్గినపుడు కలిగే అస్వస్థత. సాధారణంగా ఉండవలసినది మగవారిలో 100 మి.మీ. రక్తములో 16 గ్రాములు, ఆడవారిలో 100 మి.మీ. రక్తములో 14 గ్రాములు. రక్తకణాల సంఖ్య తగ్గుట వలన కలిగే రక్తహీనతను మైక్రోసైటిక్ అనీమియా లేక పర్నిషియస్ అనీమియా అని, హిమోగ్లోబిన్ శాతము తగ్గుట వలన కలిగే దానిని నార్మోక్రోమిక్ లేక హైపోక్రోమిక్ అనీమియా అని అంటారు. వరుసగా వీటిని విటమిన్ $B_{12}$ ఐరన్ పదార్థాలను ఇచ్చి క్రమబద్దము చేయవచ్చును.

**Anatogous Organs (క్రియాసామ్య అవయవాలు):** పుట్టుక, అభివృద్ధి నిర్మాణాలలో తేడా ఉన్నప్పటికి ఒకే క్రియను నిర్వ హించే అవయవాలను క్రియాసామ్య అవయవాలు అంటారు. ఉదా : సీతాకోక చిలుక రెక్క, పక్షిరెక్క

**Analstyles (పాము శూకాలు) :** మగ బొద్దింకల తొమ్మిదవ ఉదర ఖండితపు ఉదర ఫలకానికి అంటుకొని ఉండి, వీటిని ఆడ జీవుల నుండి గుర్తించడంలో తోడ్పడతాయి. ఇవి ఉండుట మగ బొద్దింకల ద్వితీయ లైంగిక లక్షణము.

**Anamniata (ఉల్బరహిత జీవులు) :** పిండాభి వృద్ధి సమయమున పిండత్వచమైన ఉల్బము ఏర్పడని సకశేరుకాలు. ఉదా : చేపలు, కప్పలు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jantu+Shastra+Nighantuvu**

* * *